TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే - అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 19 శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 , పేజీలు - 08 వెల : 4/-

## తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు

# ముహూర్తం ఫిక్స్



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అంది స్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్ధమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తు న్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగు తున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.

## తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..

# రాహుల్, ఖర్గే కితాబు..



**ఢిల్లీ, ఫిబ్రవరి 19 :** కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి ఏఐసీసీ నేతలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహు ల్‌గాంధీ సూచించారు. వరి ధాన్యం సాగు, కొనుగోలుకు సంబంధించిన విషయాలపై రాహుల్, ఖర్గే ప్రత్యేకంగా ఆరా తీశారు. తెలంగాణలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఏఐసీసీ నేతలు సూచించారు. పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ దిశానిర్దేశం చేశారు.తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చాలా బాగున్నాయని ఏఐసీసీ నేతలు ప్రశంసించారు. గ్రేటర్ ఎన్నికలు ముందు జరపాలా..? లేదా ఎంపీటీసీ, జెట్పీటీసీ ఎన్నికలు ముందు జరపాలా? అనే అంశం క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. శాఖల వారీగా మంత్రుల నిర్ణయాలని రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది కాబట్టి గెలవొచ్చని, కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవాలంటే క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలని ఖర్గే మార్గనిర్దేశం చేశారు. నేతలు సమష్టిగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని మంత్రులంతా నిరూపించారని రాహుల్‌గాంధీ కితాబిచ్చారు.

## ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా

# బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి


**: సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ**



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ ఒటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టు కోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.2026-2027 సంవత్సరానికి త్వరలోనే రాష్ట్ర ప్రభ ుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బడ్జెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నాను.వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాం ఐంచాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..

## సీపీ సజ్జనార్ కీలక సూచనలు..



**హైదరాబాద్ :** ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్, తదితర రంగాలు దూసుకెళ్తున్నాయి. అయితే సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్ లను ఆశ్ర యిం చడం సాధారణంగా మారింది. అయితే ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఇంజిన్ వెబ్ సైట్లలో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్తఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు. అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోంది. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలి. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది.నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈఓ) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయి.

## స్టాలిన్ కు సుప్రీంకోర్టు షాక్

## తమిళనాడులో ఏంటీ సంస్కృతి



**తమిళనాడు:** ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధ మమ వుతున్న తమిళనాడుస్టాలిన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇవాళ గట్టి షాక్ ఇచ్చి ంది. ఉచిత పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండి పడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న ఉచిత పథకాల సంస్కృతిపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇంతకీ సుప్రీంకోర్టు ఆగ్ర హానికి కారణమైన తమిళనాడు ఉచిత పథకాల అంశం ఏంటో ఓసారి చూద్దాం.. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి తాజాగా పేదలకు ఉచిత విద్యుత్ ఇచ్చే విషయంలో 2024 నాటి విద్యుత్ చట్టంలోని నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో 2024 నాటి విద్యుత్ సవరణ నిబంధనలలోని నిబంధన 23ని సవాలు చేస్తూ తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఈ నిబంధన నుంచి తమ ఉచిత పథకానికి మినహాయింపు ఇవ్వాలని కోరింది. దీనిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.ఎన్నికలకు ముందు తమిళనాడులో ఉచిత పథకాల పంపిణీపై సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు కూడా బలమైన సందేశాన్ని పంపింది. మీరు ఉచిత ఆహారం, ఉచిత విద్యుత్, ఉచిత సైకిల్ ఇవ్వడం ద్వారా తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

## అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం



**ఆదిలాబాద్ :** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టప రంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభు త్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకుగాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సి లర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆ ర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీ సులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమ న్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమ నగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచే శారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే పేర్కొన్నారు.

# సిద్దిపేట నుంచే హరీష్ పై పోటీ, ఇక ఉండదు



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఖాయ మైంది. మే లో కొత్త పార్టీ ప్రకటనకు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం వద్ద ఈ మేరకు కస రత్తు జరుగుతోంది. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే అసె ంబ్లీ స్థానం పైన కవిత తాజా గా స్పష్టత ఇచ్చారు. భవిష్యత్ లో బీజేపీ.. బీఆర్ఎస్ ఉండవంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. అయితే.. కవిత బీఆర్ఎస్ లక్ష్యంగా తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించేలా ప్లాన్స్ సిద్ధం చేస్తున్నట్లు కనిపి స్తోంది. త్వరలోనే రాజకీయంగా తన కార్యాచరణ ప్రకటించేందుకు కవిత సమాయత్తం అవు తున్నారు.జాగృతి అధ్యక్షురాలు.. కేసీఆర్ కుమార్తె కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేసారు. తన తొలి ప్రాధాన్యత సిద్దిపేట.. రెండో ప్రాధాన్యత బోధన్ గా ఉందని వెల్లడించారు. సామాజిక తెలంగాణయే తన ధ్యేయమని, 2029 ఎన్నికల్లో ఈ రెండు నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని చెప్పిన కవిత.. ప్రజలు సూచించిన పేరునే తన పార్టీకి పెడతామని తేల్చి చెప్పా రు. తన కొత్త పార్టీ గురించి ప్రస్తుతం ప్రక్రియ కొనసా గుతుందని.. ఎన్నికల సంఘం వద్ద ప్రాసెస్ జరుగుతుందని వివరించారు. కాగా.. భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ ఉండదని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. ఎన్నికల వరకు తామే ప్రధాన ప్రతిప క్షమని కవిత చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒకప్పుడు మంత్రులు ఎర్రవల్లికి పోయేవారని.. ఇప్పుడు ఢిల్లీకి పోతున్నారని వ్యాఖ్యానించారు. కాగా... కవిత తాజా కార్యాచరణ గమనిస్తే.. బీఆ ర్ఎస్ లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు స్పష్టం అవుతోంది. హరీష్ నియోజకవర్గం ఎంపిక వెను క కవిత భారీ టార్గెట్ ఉన్నట్లు కనిపిస్తోంది.కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన నాటి నుంచి హరీష్ ను ప్రధానంగా టార్గెట్ చేస్తు న్నారు. సిద్ధిపేట ఎవరి జాగీరు కాదని ఈ సంద ర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సిద్దిపేట ప్రైవేట్ ప్రాపర్టీగా మార్చుకున్నారని గతంలోనే కవిత విమర్శించారు. 2028లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కవిత సిద్దిపేట నుంచి పోటీ చేయడం ఖాయమని తాజా వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. అదే విధంగా కేసీఆర్ కుమార్తెగా సిద్దిపేట లో సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. అంతే కాదు ఎక్కువ సార్లు గెలిచినందువల్ల హరీష్ రావు మీద యాంటీ ఇంకెంబెన్సీ కూడా ఉందని అంట ున్నారు. మొత్తానికి మాస్టర్ ప్లాన్ తోనే కవిత ముందుకు సాగుతున్నారనేది స్పష్టం అవుతోంది. అయితే... బీఆర్ఎస్, బీజేపీ పైన కవిత చేస్తున్న వ్యాఖ్యల వెనుక అసలు టార్గెట్ ఎవరనేది క్లారిటీ ఇస్తున్నారు. కొత్త పార్టీ ప్రకటన రాజకీయ ఇవ్వనున్నారు.

## ఏపీకి రావాల్సిన ఆదాయం చంద్రబాబు,

# సహచర మంత్రుల జేబుల్లోకి

**: వైఎస్ జగన్ ఆరోపణ**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న ఆదాయం పురోగతి సాధించాల్సి ఉండగా తిరుగమనంలో ఉంటుందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ఆ రోపించారు. రావాల్సిన ఆదాయం చంద్రబాబుహచర మంత్రుల జేబుల్లోకి వెళుతుండడం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గ తుందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పాలన తీరును తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. చంద్రబాబు చెప్పేవన్నీ గారడీ లెక్కలేనని, పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్ అంటూ ఎద్దేవా చేశారు. తప్పుడు లెక్కలతో తన డప్పు తానే కొట్టుకు ంటున్నాడని ఆరోపించారు. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన నివేదికలో ఆదాయం రాబడిలో ఏపీ 22 వ స్థానంలో ఉందని, చివరి నుంచి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు అసమర్ధతే ఇందుకు కారణమని పేర్కొన్నారు.కేవలం రెండేళ్ల కాలానికి 1.97శాతం పెరుగుదల ఉందని ఆరోపించారు. చంద్రబాబు మాత్రం 2024-25లో 11.75 శాతంతో, 2025-26 10.75 శాతం అభివృద్ధితో దూసుకుపోతున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్రానికి ఆదాయం రావడం లేదని, తగ్గుదల మాత్రమే ఉందని వెల్లడించారు.మద్యం, ఇసుక, సిలికాన్ , ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వ్యక్తులకు దోచుకుంటుడుతూ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ పర్యటనలకు ప్రత్యేక హెలికాప్టర్, విమానాలున్నాయని, చేస్తున్నారని విమర్శించారు.

# ఆశలకు పెండింగ్ పరితోషకాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్


**నమస్తే భరత్,,,రిపోర్టర్ లక్ష్మణ్,,,,19/2/2026/నారాయణపేట జిల్లా**

పెండింగ్ పరి తో షకాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ ఆశా యూనియన్ నాయకురాలు అమీనా, యశోద తెలిపారు గురువారం రోజు మక్తల్ మండల్ కర్ని పి.హెచ్.సి వైద్య అధికారి తిరుపతి కి వినతి పత్రం అందజేశారు. పి హెచ్ సి లో కొంతమందికి పరి తోషకాలు చెల్లించి మిగిలిన వారికి పెండింగ్లో పెట్టడం ఏమిటని విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెగ్యులర్గా పరి తోషకాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. లెప్రసీ బిల్లులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 18 వేలు రూపాయలు అమలు చేయాలని కోరుతూ జరిగే కోటి కమిషనరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలు కు పిలుపునిచ్చారు ఈ ధర్నాలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పి ఎస్




సి నాయకురాలు అమ్మిన బేగం, యశోద, ఇందిరమ్మ, అనురాధ, సుజాత, లక్ష్మి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

# శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు కేటాయించబడిన రెండు పోలీస్ జాగీలాలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం



ఎనిమిది నెలల పాటు ఐఐటిఏ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలాలు షైనీ,లైకా లను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఈ రెండు జాగిలాలు జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడంసంతోష కరమన్నారు. పోలీస్ జాగిలం షైనీ కు హ్యాండ్లర్ గా వ్యవహరిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ లాల్ సింగ్, లైకా కు హ్యాండ్లర్ గా వ్యవహరిస్తున్న కే.ముత్తయ్య,ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు,సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు .ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 12 పోలీస్ జాగిలాల కు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.జాగిలాల సంరక్షణ,వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి : ఎస్పీ రోహిత్ రాజు

**నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గురువారం ఎస్పీ రోహిత్ రాజు భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు,విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం,వైద్య పరీక్షలను వేగవంతం చేయడం,మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో,అత్యాచార చట్టాలు,శిక్షల అమలు,భవిష్యత్ జీవితంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని




అధికారులకు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు,కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శ బి.రాజేందర్,డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ,ఆర్ఎంఓ డా.చైతన్య,డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్,డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత,డీఈఓ నాగలక్ష్మి,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,చైల్డ్లైన్,సఖి,స్వధార్ సెంటర్లు,ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం,ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అడవుల్లో హైఅలర్ట్ ములుగు సరిహద్దుల్లో భారీగా పోలీసు బలగాల మోహరింపు

**- వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అటవీ సరిహద్దుల్లో సాయుధ బలగాలు భారీగా మోహరించాయి.**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**

మావోయిస్టు దళాల కదలికలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పడుతూ కూంబింగ్ కార్యకలాపాలను ముమ్మరం చేశారు అడవుల్లో అలజడి గాలింపు ఉధృతంముత్తారం మండలంలోని సర్వాయిపేట అడవుల నుంచి ఇతర ప్రాంతాల వరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయిరాష్ట్ర ఉన్నత స్థాయి నిఘా విభాగం (ఎస్ ఐ బీ), గ్రేహౌండ్స్ దళాలు రంగంలోకి దిగాయి. ప్రత్యేక బలగాలతో కలిసి అటవీ లోయలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు మావోయిస్టు అగ్ర నాయకత్వం ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.వ్యూహాత్మక ప్రాంతాల్లో చెక్ పోస్టులుపెద్దాపూర్, కొప్పుగుట్ట, గండికామారం లాంటి కీలక ప్రాంతాల్లో పోలీసు పహారా పెరిగింది అడ్డగుట్ట అడవుల్లో సాయుధ బలగాలు స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి ప్రధాన రహదారుల మీద చెక్ పోస్టులు నిర్మించి అటుగా వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరిస్తూ అడవి లోపలికి వెళ్లే మార్గాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారుగ్రామాలపై నిఘా స్థానికులకు సూచనలుఅటవీ పరిసర గ్రామాల్లో పోలీసులు పర్యటిస్తూ ప్రజల



ను అప్రమత్తం చేస్తున్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు బలగాల మోహరింపుతో ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. ఏ క్షణంలోనైనా ఎదురుకాల్పులు జరిగే అవకాశం ఉందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అటు ఛత్తీస్గఢ్ సరిహద్దుల నుంచి కూడా మావోయిస్టులు ప్రవేశించకుండా గస్తీని పెంచారు

# కొత్తపల్లి గ్రామంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు





**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం** ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శివాజీ జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్,ఆర్.నర్సిములు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి, దేశభక్తి కీ,వీరత్వానికి, దైవభక్తికి మారుపేరు,శివాజీ మహారాజ్ 17 ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారి దురాగతాలను చరమగీతం పాడి, అనేక పోరాటాలు చేసి భారతదేశంలో మరాఠ సామ్రాజ్యాన్ని స్థాపించిన అలాంటి మహనీయుడి స్ఫూర్తి తీసుకొని హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని కోరుకుంటూన్నను ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం



**నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం**

కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# దళిత కాంగ్రెస్ తాడ్వాయి మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలనీ పిలుపు

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాడ్వాయి మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు**





**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**

తేదీ 22.02.2026 ఆదివారం తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉదయం 10:00 గంటలకు జరిగే దళిత కాంగ్రెస్ మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ , తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్ దొర సహకార సంఘం మాజీ చైర్మన్లు పులి సంపత్ గౌడ్ , పాక సాంబయ్య , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి హాజరు కానున్నారుకావున మండలంలోని దళిత కాంగ్రెస్ నాయకులు యువకులు మహిళా నాయకురాలు అనుబంధ సంఘాలు నాయకులు ప్రతి ఒక్కరూ అదిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూన్నాంవావిలాల రాంబాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుపురుషోత్తం నారాయణ.ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు.

## గుండె శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**నమస్తే భారత్: అశ్వాపురం** అశ్వాపురం : మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తూము సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్ లో గుండె శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణ ను గురువారం పినపాక మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు

## ఎస్ ఆర్ వొకేషనల్ కళాశాల లో ఘనంగా " ఫేర్వెల్ "



**నర్సంపేట ఫిబ్రవరి 19 ( నమస్తే భారత్ ) :**
నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ వొకేషనల్ కళాశాలలో గురువారం ఘనంగా " ఫేర్వెల్ " డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత విలువైన కీలకమైన దశ అని అన్నారు. ఈ సమయంలో నేర్చుకున్న విలువలు సాధించిన జ్ఞానం భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని తెలిపారు. కష్టపడి చదవడం , క్రమశిక్షణతో జీవించడం , గురువుల పట్ల గౌరవం కలిగి ఉండడం ప్రతి విద్యార్థి జీవితాన్ని విజయవంతం చేస్తాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యాన్ని పెట్టుకొని చదివినట్లయితే ఆ లక్ష్యాన్ని చేధించవచ్చన్నారు విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సన్మార్గంలో పయనించి సమాజానికి ఆదర్శంగా నిలిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ , కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజ్మీర సూరయ్య , లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, లయన్ ప్రవీణ్ , నునావత్ రమేష్ , బాదావత్ దేవ్ సింగ్ , దొంతరబోయిన నగేష్ , బోడ వెంకన్న, బి హరి భూషణ్ ఓరుగంటి సందీప్ , ఓరుగంటి శ్వేత, జాటోత్ సునీత, శీలం షారోన్, శాతరాసి కుమార్, రేణుక , విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ పరిధిలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తారని,సూపెర్డెంట్ అఫ్ ఇంజనీర్ కు వినతి



**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం** నారాయణపేట విద్యుత్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ () నవీన్ గారిని కలిసి ఉట్కూరు మండలం కొత్తపల్లి గ్రామం నందు విద్యుత్ లో వోల్టేజ్ గురించి మరియు గ్రామంలోని వివిధ వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్న కర్రలపై విద్యుత్తు లైన్లు తీసుకోవడం వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది కావున లూజ్ లైన్లో సిమెంటు స్తంభాలు అమర్చి రైతులకు విద్యుత్ పరికరాలను అమర్చి నాణ్యమైన విద్యుత్తు అందించగలరని కోరడం జరిగినది అదేవిధంగా గ్రామంలో కొన్ని వీధుల వెంబడి ఇండ్లపై వైర్లు లూజు లైన్ ఉన్న సందర్భంగా ప్రత్యేకంగా స్తంభాలు ఏర్పాటుచేసి విద్యుత్ కనెక్షన్లు సరి చేయగలరని కోరడం జరిగింది చాలా రోజుల నుండి స్థానిక ఏఈ గారిని మరియు ఏడి గారిని రెండు సంవత్సరాల నుండి దృష్టికి తీసుకు రావడం జరిగింది అదేవిధంగా ఏడిఈ గారిని కూడా కోరడం జరిగింది వెంటనే మరమ్మత్తులు చేసి గ్రామాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్తు సరఫరా చేసి మాకు న్యాయం చేస్తారని గ్రామ సర్పంచ్ ఆర్.నర్సిములు గారి ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి బ్యాంకు మరియు జిల్లా సహకార దర్శి మహిపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు బాపనపల్లి రాము వై.బాల్ రాం, మరియు కురువ సుధాకర్ వినతి పత్రం ద్వారా గ్రామ కమిటీ తీర్మానం ద్వారా సమస్యని దృష్టికి తీసుకురావడం జరిగినది సానుకూలంగా సమస్యని పరిష్కరించడానికి తొందరలోనే అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## విద్యార్థుల ప్రవేశాలు పెరుగుదలకు కృషి చేయాలి: ఎంఈవో విజయ్ కుమార్



**పోడూరు, (నమస్తే భారత్ ), ఫిబ్రవరి- 19 :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు ఉపాధ్యాయుల కృషి చేయాలని ఎంఈవో జి విజయ్ కుమార్ సూచించారు.పోడూరు మండలం చింతలగరువు మం. ప. ప్రా. పాఠశాలను మండల విద్యాశాఖాధికారి1 జి. వి. యస్. విజయ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని, వచ్చే విద్యా సంవత్సరానికి ఎన్రోల్మెంట్ పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్, టీచర్ మట్టా నాగ రాజు, ట్రైనీ టీచర్ కే.సాయి లక్ష్మీ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రహదారుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం.

**- ప్రమాదాల నివారణకు పటిష్ఠ కార్యాచరణలి -- మాదకద్రవ్యాల**
**- అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు... జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**నమస్తే భారత్/ భద్రాద్రి కొత్తగూడెం**
జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురు వారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీ క్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు, నివారణ చర్య లపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ–టర్న్ వద్ద ఐదు ప్రమా దాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రీ ఇంక్లైన్, అశ్వరావుపేట, నారావారిగూడెం, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం, సుజాతనగర్, చుంచుపల్లి, అశ్వాపురం, మణుగూరు, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ, వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్, సైన్ బోర్డులు, సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్, రవాణా మరియు వైద్యశాఖల సమన్వ యంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట, అల్లపల్లి, అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు.
అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారుల ను గుర్తించి డి–అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి–అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని, తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా,ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి.

**- ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలి, సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలి**
**- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా డిజిఎం సివిల్ గరిమెళ్ళ శివ ప్రసాద్ కి వినతిపత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు**




**నమస్తే భారత్: మణుగూరు**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలిఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలనీ సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలనీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏరియా డిజిఎం సివిల్ గరిమెళ్ళ శివ ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు కొరకు మణుగూరులో కూడా సంబంధిత కార్యాచరణ రూపొం దించారనీ కానీ ఇప్పటివరకు పథకం అమలు కాలేదన్నారు దీంతో కాంటాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సౌకర్యం కొరకు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం కొరకు స్తోమతను మించి ప్రైవేటు వైద్యశాలలో ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు దయచేసి వీలైనంత త్వరగా మణుగూరు ఏరియా అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలయ్యేలా చూడాలని కోరారు ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు పిఎఫ్ లెక్కల పాస్ జమ వివరాలతో కూడిన బుక్కులు సత్వరమే అందజేయాలనీ అదేవిధంగా అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలనీ చెల్లించని కాంట్రాక్టర్ల పై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కే వెంకట నారాయణ, కే వీర్రాజు, ఎం భావ్ సింగ్, కే గురుమూర్తి, వెంకటనారాయణ కే నాగేశ్వరరావు, ఎం సాంబ, గుర్రాల శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, ఎన్ రాజేష్, జి వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, సాయి, ఎస్.కె రజబ్ అలీ, టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# 21వ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ ఊసు ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ల లో ప్రతిభ కనబరిచిన భద్రాద్రి విద్యార్థులు




**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం**
ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు, వూషూ, షావొలిన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు 21 వ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ షావొలిన్, వూషూ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మణుగూరు, పినపాక కు చెందిన విద్యార్థులు పథకాలు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రతిభ చూపించి ఈ విజయాలు సాధించడంలో కృషి చేసిన కుంగ్ ఫు మాస్టర్ రఫిక్ పాషా ను తల్లిదండ్రులు పలువురు కొనియాడారు. ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి...ఫామ్ విభాగంలో అండర్ 13 లో ఎం. దివ్య శ్రీ (11), ఎస్. మన్విత(11), జె. హరిని(12), ఎన్. దీక్షిత(11), ఎస్. తనయ్(13) లు గోల్డ్ మెడల్ సాధించగా వి. దీక్షిత్(12), వై. యమున(11) బ్రోజీ మెడల్ సాధించారు. అండర్ 10 లో గోల్డ్ మెడల్స్...టి. మోక్షిత్(9), బి. చేర్విక యాదవ్(8), కె. వేదేశ్(10), జి. గుణ(8), ఆర్. చేతన్(9), యల్. జశ్వంత్(10), యస్. వరుణ్ తేజ్(10), కె. యతేంద్ర(8), జి. సంజయ్(8), పి. నైత్విక్(8), డి. దుండినాత్(10), పి. అరవింద్(7), ఎం. పవన్ నందన్(8) లు గోల్డ్ మెడల్ సాధించారు. అందుకు గాను కుంగ్ ఫు, మాస్టర్ రఫిక్ భాష అని జూనియర్ నిస్ట్రక్చర్ ఎస్ వహీద్ లను గ్రాండ్ మాస్టర్ బి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

# పశు పోషణ వృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : డీసీ చైర్మన్ రామభద్రరాజు

**- వద్దిపర్రులో పశు వైద్య శిబిరం**



**పోడూరు, ( నమస్తే భారత్ ), ఫిబ్రవరి - 19 :**
పశు పోషణ వృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలకొల్లు నీటిపారుదల డిస్టిబూటర్ కమిటీ(డీసీ) చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాలతో మండలంలోని వద్దిపర్రు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రైతుని ఉద్దేశించి మాట్లాడుతూ పాడి రైతులకు లాభసాటి పశుపోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశు వైద్యాధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాడి రైతులు పాటించి పశువుల పోషణను అభివృద్ధి చేయాలన్నారు. పశువులు ఇచ్చే పాలు ద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు అన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు వినియోగించుకొని మెరుగైన పాల ఉత్పత్తులను సాధించాలని కోరారు. ఈ పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. పశు వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ విప్పర్తి శారద, ఉప సర్పంచ్ లోహిదాసు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు (వాసు), నాయకులు శీలం కుమార్ స్వామి, మండల పశు వైద్యాధికారి మహేష్ కుమార్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ మంత్రులతో కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం

## - మేడారం జాతరను ఘనంగా నిర్వహించడం పట్ల మంత్రి సీతక్కను అభినందించిన అగ్రనేతలు



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**

ఆదివాసీ అతిపెద్ద జాతర మేడారంపై పది నిమిషాల పాటు చర్చ
మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యంపై సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్న ఖర్గే, రాహుల్ గాంధీ,
సమ్మక్క--సారలమ్మల పోరాట గాథను ఆసక్తిగా విన్న రాహుల్ గాంధీ, ఖర్గే
సమ్మక్క--సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేలా సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచన
పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ
మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పక హాజరయ్యేవారమన్న రాహుల్ గాంధీ
ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడినన్న ఖర్గే
సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు తెలిపిన మంత్రి సితక్క
వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామన్న మంత్రి సీతక్క
ఆహ్వానం అందితే తప్పక వస్తామని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు

# ముత్యాలంపాడులో రైతులకు సమగ్ర సస్యరక్షణపై అవగాహన మరియు శిక్షణ

**నమస్తే భారత్:టేకులపల్లి:ఫిబ్రవరి,19**

ముత్యాలంపాడు రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం,వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం (సీఐపీఎంసీ),హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతులకు రబీ పంటలపై ఒక రోజు శిక్షణ(హెచ్ ఆర్ డి)కార్యక్రమం నిర్వహించారు.వరి,మొక్కజొన్న మరియు ఇతర రబీ పంటలలో వచ్చే చీడపీడలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన సమగ్ర సస్యరక్షణ(ఐపీఎల్) పద్ధతులపై సుమారు 100 మంది రైతులు,పురుగుమందుల డీలర్లు మరియు అధికారులు ఇందులో పాల్గొన్నారు.సీఐపీఎంసీ ఇన్చార్జి మరియు ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న పొలంబడి,రాపిడ్ రోవింగ్ సర్వేలు,జీవ నియంత్రణ కారకాలు మరియు బయో-పెస్టిసైడ్ల పంపిణీ గురించి వివరించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయశంకర్ బంతి,ప్రొద్దుతిరుగు వంటి ఎర పంటల ప్రాముఖ్యతను వివరించారు. తూనీగలు,గొల్లభామలు,తేనెటీగలు వంటి మిత్ర పురుగులను గుర్తించేలా రైతులతో 'గ్రూప్ యాక్టివిటీ' చేయించారు.ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హెన్నప్పగౌడ విత్తన శుద్ధి వల్ల కలిగే లాభాలను వివరించి,రైతులకు స్వయంగా డెమో చేసి చూపించారు.సస్యరక్షణలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్ పి ఎస్ ఎస్ మొబైల్ యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుందో



వెంకటరెడ్డి వివరించారు.క్షేత్ర ప్రదర్శన శిక్షణలో భాగంగా అధికారులు మరియు రైతులు కలిసి వ్యవసాయ క్షేత్రంలో కింది పద్ధతులను పరిశీలించారు.పొలంలో లింగకర్షక బుట్టలను అమర్చి,పురుగుల ఉధృతిని ఎలా గమనించాలో రైతులకు వివరించారు.మొక్కజొన్న పొలంలో మిత్రపురుగులైన రెడువిడ్ పురుగులను,అలాగే శత్రు పురుగుల గుడ్లను నాశనం చేసే ట్రైకో కార్డ్ లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని కోరారు.ఆత్మ చైర్మన్ బోడ.మంగీలాల్ నాయక్,మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ,ఏఈఓలు శ్రావణి,రమేష్ తదితరులు పాల్గొని రైతులకు తగిన మార్గదర్శనం చేశారు.

# 'రైతు భరోసా' కోసం ఎదురు చూస్తున్నారా? - అకౌంట్లలోకి నగదు ఎప్పుడంటే?

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తవగానే రైతన్నల ఖాతాల్లో యాసంగి పెట్టుబడి సాయం కింద 'రైతు భరోసా' నిధులను జమ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఇటీవల మిర్యాలగూడలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు. తాజాగా మున్సిపల్? ఛైర్మన్?లు, వైస్? ఛైర్మన్?ల నియామకాలు పూర్తి కావడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో నగదు ఎప్పుడు జమ అవుతుందా? అని కర్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రైతు భరోసాకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరం కానున్నాయి.'రైతు భరోసా నగదు సాయం మరికొద్ది రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన కసరత్తును ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే ప్రారంభించింది. రైతులకు సంబంధించిన వివరాలు పంపించడం జరిగింది. త్వరలోనే పెట్టుబడి సాయం అందుతుందనే సమాచారం మాకు ఉంది' - వీరాస్వామి, నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి

మంత్రివర్గంలో నిర్ణయం : ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియట్?లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టే (2026-27) బడ్జెట్ సమావేశాలపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం తెలుస్తోంది.

మంత్రివర్గ భేటీలో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. మార్చి 2 నుంచి జూన్ 2 వరకు రాష్ట్రంలో



చేపట్టాల్సిన అభివృద్ధిపై వంద రోజుల ప్రణాళికను కేబినెట్?లో చర్చించి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలు వంద రోజుల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులు తదితర విషయాలపై చర్చ జరిగే అవకాశం ఉందిఈ సారి మరింత ఆలస్యం : పెట్టుబడి సాయం కింద అర్హులైన అన్నదాతలు యాసంగి సీజన్ రైతు భరోసా కోసం నిరీక్షిస్తున్నారు. రబీ సీజన్?లో వరి నాట్లు, ఇతర పంటలు సాగు చేసి దాదాపు రెండు నెలలు దాటింది. అత్యధిక విస్తీర్ణంలో సాగైన వరి పంట కొన్ని ప్రాంతాల్లో పొట్టదశకు కూడా వచ్చింది. మందులు, ఎరువుల కోసం రైతులు వ్యాపారుల వద్ద అప్పులు చేస్తూ నెట్టుకొస్తున్నారు. ఏడాదిలో రెండు సీజన్లకు కలిపి ఎకరాకు మొత్తం రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది పేర్కొంది. దాని ప్రకారమే వానాకాలం పంటలకు సాయం మంజూరు చేసింది.రబీ సీజన్‌కు ముందు, అంటే నవంబర్ నెలలోనే రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తే విత్తన, కూలీ ఖర్చులకు చాలా వెసులుబాటు కలిగేది. కానీ మంజూరులో ఎక్కువగా ఆలస్యమైంది. ఇదే సమయంలో ప్రభుత్వం ఊహించని విధంగా కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చింది. శాటిలైట్ సర్వే (సింథటిక్ ఎపర్చర్ ఆధారంగా కేవలం సాగుచేసిన భూములకే సాయం అందజేయనున్నట్లు తెలిపింది.పంటలపై శాటిలైట్ సర్వే : అయితే ఈ ప్రక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పాటు పంటలు సాగుచేసిన రైతులకు పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందకుండా పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం గమనించింది. దీంతో వానాకాలం సీజన్‌లో పంటలు సాగుచేసిన కర్షకులందరికీ రైతు భరోసా డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం అధికార వర్గాలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతలోనే రాష్ట్ర వ్యాప్తంగా పురపాలికల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ప్రస్తుతం ఎన్నికలు ముగిసినందున, ఇప్పటికైనా పంట సాయం అందజేస్తే సాగు ఖర్చులకు, వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చిన వాటికి వెచ్చించుకుంటామని అన్నదాతలు చెబుతున్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలకు దూరంగా ఉండాల్సిందే..!

జంక్‌ఫుడ్, అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్స్ తినడానికి చాలా సౌకర్యంగా, రుచిగా ఉంటాయి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ మధ్య కాలంలో వీటిని తినే వారి సంఖ్య ఎక్కువయ్యింది అని కూడా చెప్పవచ్చు. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యంపై నిశ్శబ్దంగా ప్రభావాన్ని చూపిస్తాయని మీకు తెలుసా. ఈ ఆహారాల్లో చక్కెరలు, ఉప్పు, ప్రిజర్వేటివ్స్, అనారోగ్య కొవ్వులు అనేకం ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలక్రమేణా శరీర ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుంది. కనుక ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలనుకునే వారు వీటికి దూరంగా ఉండడం మంచిది. ముఖ్యంగా నాలుగు ఆహారాలకు దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

ప్రాసెస్ చేయబడిన ఆహారాలు..

చక్కటి జీవనశైలిని పాటించాలనుకునే వారు, చక్కటి ఆహారాన్ని తీసుకోవాలి అనుకునే వారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. సాసేజ్ లు, సలామీలు, హాట్ డాగ్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ప్రేగులకు హానిని కలిగించే ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి.



అలాగే ఎనర్జీ డ్రింక్స్ ను, శీతల పానీయాలను, చక్కెర ఎక్కువగా ఉండే పండ్ల రసాలను తీసుకోకూడదు. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నమ్కీన్లు, చిప్స్, భుజియా సేవ్ వంటి అధిక ఉప్పు కలిగిన స్నాక్స్ ను తీసుకోకూడదు. వీటిని శుద్ధి చేసిన నూనెలతో తయారు చేస్తారు. అలాగే వీటిలో ఉప్పు కూడా అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది.

కుకీస్, స్వీట్లు..

అలాగే కుకీస్, స్వీట్ బాక్స్, గమ్మీలు వంటి చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తీసుకోకూడదు. వీటిలో కృత్రిమ రంగులతో పాటు ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి నిశ్శబ్దంగా హానిని కలిగిస్తాయి. ఇటువంటి ఆహారాలు నెమ్మదిగా మన శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక వీటిని తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. ఇటువంటి ఆహారాలు మన శరీరానికి హానిని కలిగిస్తాయి. కానీ వీటిని తినాలనే బలమైన కోరిక కూడా కలుగుతూ ఉంటుంది. అలాంటప్పుడు ఇంట్లోనే తయారు చేసిన ఏవైనా చిరుతిళ్లను కొద్దిగా తినవచ్చు. లేదా గింజలు, పండ్లు వంటి ఆహారాలను తీసుకోవచ్చు. దీంతో జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఇలా పాటిస్తే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# విద్యార్థులు (మొబైల్ ఫోన్)కు దూరంగా ఉండాలి



**నమస్తే భారత్:-తొర్రూర్** చరవాణి మొబైల్ ఫోన్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని పిఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ బీనారెజీ అన్నారు. గురువారం నో మొబైల్ ఛాలెంజ్ డే సందర్భంగా పాఠశాలలో చరవాణి కి దూరంగా ఉండడం ఎలా అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ 12వ తేదీన ప్రారంభించారు. మొదటిరోజు ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారు. అంచలంచలుగా ఏడవ రోజుకు వచ్చేసరికి 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చాలామంది విద్యార్థులు చిన్నారులు చరవాణి మొబైల్ ఫోన్ కి బానిసలై మృతి మృతి చెందారు. దీంతో అవగాహన సదస్సులు పాల్గొన్న విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బీనారెజీ మాట్లాడుతూ చరవాణి (మొబైల్ ఫోన్) పరిమితికి మించి వాడినట్లయితే చాలా నష్టాలు ఉంటాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడంతో వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# 21,22 తేదీలలో "తెలంగాణ సాహితి" దశాబ్ది ఉత్సవాలు

**నమస్తే భారత్:టేకులపల్లి:ఫిబ్రవరి,19** తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు ఈ నెల 21,22 తేదీలలో హైదరాబాద్ లోని ఏ వీ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాహితి,ఖమ్మం,కొత్తగూడెం జిల్లాల బాధ్యులు ప్రముఖ కవి,కటుకోఝ్వల రమేష్,మండవ సుబ్బారావు లు గురువారం తెలిపారు.ఈ ఆరో లిటరరీ ఫెస్ట్ ను దశాబ్ది ఉత్సవంగా ఏవీ కళాశాల తెలుగు శాఖ తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సభలో తెలంగాణ కథ,కవిత్వం,పాట,మహిళా సాహిత్యం,సినిమా,నవల, విమర్శ, సబాల్టన్ సాహిత్య చర్చలు వివిధ సెషన్ లలో ఉంటాయని,ప్రముఖ సాహితీ వేత్తలు,ఇతర రాష్ట్రాల ప్రముఖులు హాజరవుతున్నారని,కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.జిల్లాలోని కవులు సాహిత్య ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు

# కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లను సన్మానించిన ఆర్టిఏ మెంబర్ రాజేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్



**నమస్తే భరత్,,రిపోర్టర్ లక్ష్మణ్,,ఫిబ్రవరి,,19=2=2026=నారాయణపేట ఫిబ్రవరి 19,**

కౌన్సిలర్లు సన్మానించిన ఆర్టీవో మెంబర్ సభ్యులు రాజేష్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు సరఫ్ నాగరాజ్‌నారాయణపేట జిల్లాలో మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ తరపున గెలుపొందిన కౌన్సిలర్లు వారికి జిల్లా ఆర్టిఏ మెంబర్ పోస్టల్ రాజేష్ మరియు జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు సరబ్ నాగరాజ్ గారు కాంగ్రెస్ పార్టీని వారి వార్డులలో గెలిపించిన అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది. కౌన్సిలర్ లు కందనపల్లి సత్యమ్మ
యు మహేష్ శ్వేతా గౌడ్ రవితేజ యాదవ్ రాజేష్ ఘాట్ సంకలపురం భాగ్యవతివారు గెలుపుతో పాటు వారు నారాయణపేట అభివృద్ధిలో ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి గారి ఆశ సాధనలో భాగంగా నారాయణపేట ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి గుర్తు చేయడం జరిగింది. నారాయణపేట అభివృద్ధిలో వారు ముఖ్య పాత్రలు పోషించాలని. కోరడం జరిగింది

# మేడారంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి

## - రైతు జేపసీ రాష్ట్ర కో కన్వినర్ చర్ప శివకుమార్

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**



మేడారంలో ఏదైనా ప్రభుత్వ బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేయాలి అని రైతు జేఏసీ రాష్ట్ర కో కన్వినర్ చర్ప శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు ఈరోజు మేడారంలో చర్ప శివకుమార్ మాట్లాడుతూ బ్యాంకు మేడారం ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కల ఉన్నటువంటి 18 గ్రామాలలోని ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని ఇప్పుడు బయక్కపేట, కాల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి వాళ్ళు గోవిందరావుపేటకు సుమారుగా 30 కిలోమీటర్లు దూరం వెళ్తున్నారు అని కన్నెపల్లి, కొత్తూరు ఊరట్టం, మేడారం వాళ్ళు తాడ్వాయి పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది అని మేడారం ప్రాంతం ప్రత్యేక మండలంగా ఏర్పాటు అయితే ఎలాగో బ్యాంకు వస్తుంది కానీ ప్రజలలో అసంతృప్తి రాకముందే బ్యాంకు ఏర్పాటు చేయాలి అని, బ్యాంకు ఏర్పాటు కోసం త్వరలో మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇస్తాం అన్నారు

# దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు



మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

# వ్యవసాయ రంగం: పెట్టుబడి, సోషలిస్టు దేశాల విధానాలు!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రెండు విభిన్న దారుల్లో పయనిస్తోంది. ఒకటి స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత పెట్టుబడిదారి విధానం, మరొకటి ప్రభుత్వ నియంత్రణలో నడిచే సోషలిస్టు విధానం. పెట్టుబడిదారి దేశాల్లో వ్యవసాయం ప్రధానంగా ప్రయివేటు యాజమాన్యంపై ఆధారపడి, మార్కెట్‌లో డిమాండ్, సప్లయ్ ప్రకారం ధరలు నిర్ణయించబడతాయి. సోషలిస్టు దేశాల్లో వ్యవసాయం ప్రభుత్వ నియంత్రణ లో లేదా సమూహ యాజమాన్యంలో నడుస్తుంది. ధరలు, ఉత్పత్తి లక్ష్యాలు ప్రభుత్వ ప్రణాళికల ప్రకారం నిర్ణయించబడతాయి. రైతులకు కనీస మద్దతు ధరలు, సబ్సిడీలు, రాష్ట్ర కొనుగోలు విధానం ఉంటాయి. లాభాల కంటే ఆహార భద్రత, సమాన పంపిణీకి ఎక్కువ ప్రధాన్యం ఇస్తారు. అమెరికా వాణిజ్య సుంకాలు భారత వ్యవసాయంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, పెట్టుబడిదారి దేశాలు, సోషలిస్టు దేశాల మధ్య తేడాలు గమనించాలి. వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికాను పరిశీలిస్తే దేశం మొత్తం 2017లో 39కోట్ల ఎకరాల పంట భూమి, 65.9 కోట్ల ఎకరాల పచ్చిక బయళ్లు ఉన్నాయి. 2024లో రైతుల సంఖ్య 11శాతం మంది రైతులు మాత్రమే ఉన్నారు. సగటున ఒక్కో కుటుంబానికి 466 ఎకరాల భూమి వున్నది. మొత్తం జనాభాలో రెండు శాతం లోపు కుటుంబాలకే భూములున్నాయి. 2015 నుండి 2024 మధ్య ఎనిమిది శాతం రైతులు తగ్గారు. 95 శాతం మంది రైతుల కుటుంబమే సాగుచేస్తుంది. ఐదు శాతం పెద్ద రైతుల వద్ద (పది లక్షల డాలర్లు అంతకు ఎక్కువ ఆదాయం) కలిగివున్నవారు. చిన్న రైతుల ఆదాయం 3.50 లక్షల డాలర్లు. వీరు 85 శాతం మంది. సగటు వయస్సు 58 సంవత్సరాలు ఉండగా 66 సంవత్సరాల వరకు వ్యవసాయం చేస్తారు. కొత్త రైతులు భూములు కొనుగోలు చేసి, పదేళ్లుగా ఉత్పత్తి చేస్తున్నారు.వీరి సగటు వయస్సు 47 సంవత్సరాలుగా ఉన్నది. జి-7 దేశాలు మొదలుకుని అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ఇంచుమించుగా భూములు ప్రయివేటు ఆస్తులుగానే ఉన్నాయి. అందువల్ల, ధనిక, పేదల మధ్య తారతమ్యం పెరిగి నిరుద్యోగం అనివార్యమైంది. నేటి సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం దశాబ్దాలు గడిచినా ఈ విధానాన్ని కాపాడుకుంటారు. అన్ని పెట్టుబడిదారీ దేశాలలో పెద్దఎత్తున రాయితీలు, సబ్సిడీలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ రంగంలో రైతుల సంఖ్య పెరగడం లేదు. నిరుద్యోగిత, ప్రజల మధ్యన తారతమ్యత పెరుగుతూనే ఉన్నది. దేశంలో 76 లక్షల మంది 4.4 శాతం 16-24 శాతం మంది నిరుద్యోగులుగా వున్నారు. కోవిడ్ కాలంలో 14.7 శాతం



నిరుద్యోగం పెరిగింది. తిరిగి 2025లో 4.4 శాతానికి తగ్గింది. ఆత్మహత్యలతోపాటు అవిద్య, అనారోగ్యం కవళ పిల్లలుగా రైతుల వెంటపడుతున్నాయి. వీటికి కూడా పాలక వర్గాలు కార్పొరేటీకరణ విధానం ముందుకు తెచ్చి లాభాలు సంపాదించుకుంటున్నారు.

**సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో భూవిధానం** ప్రస్తుతం ప్రపంచంలో చైనా, వియత్నాం, క్యూబా,ఉత్తర కొరియా, లావోస్ సోషలిస్టు విధానం కొనసాగిస్తున్నాయి. వీటి జనాభా 160 కోట్లు, కాగా, జి-7 దేశాల 75 కోట్లు మాత్రమే. మిగిలిన మూడవ ప్రపంచ దేశాలలో 612 కోట్ల వరకు ఉన్నారు. కానీ, ఈ జనాభాలో 160 కోట్ల జనాభా ప్రత్యేక లక్షణాలతో సుఖ జీవనం సాగిస్తున్నారు. ఈ దేశాలలో వ్యవసాయ కార్మికులు, భూమి లేనివారు, పేదలు, భూస్వాముల లాంటి వర్గాలు లేవు. మొత్తం భూమి ప్రభుత్వ యాజమాన్యం పరిధిలో, సమిష్టిగా ఉంటుంది. పట్టణ భూములపై రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ భూములపై సమిష్టి సంస్థలకు అధికారం ఉంటుంది. భూమి వినియోగ విలువ మాత్రమే వ్యక్తులు, సం స్థలు పరిమిత కాలం వరకే పొందగలరు. దీన్ని చట్టం ద్వారా క్రమబద్ధీకరణ చేస్తారు. ద్వంద్వ యాజమాన్య వ్యవస్థ: పట్టణంలో రాష్ట్రం, గ్రామాలలో సమిష్టి వ్యవసాయం బాధ్యులుగా ఉంటారు.భూ వినియోగ హక్కులు: భూమి నేరుగా కొనలేరు. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని దీర్ఘకాలం వరకు కౌలుకు తీసుకోవచ్చు. నిర్భంద భూ వినియోగం: ఆహార భద్రత కోసం చైనాలో 30 కోట్ల ఎకరాలు రిజర్వు చేశారు. దీనిని రెడ్ లైన్‌గా నిర్ణయించారు. ఏ పరిస్థితులలోనూ ఇతర అవసరాలకు మార్చరాదని కఠినమైన నిబంధనలు నిర్ణయించారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి: భూ వినియోగం, పర్యావరణ పరిరక్షణ కోసం పేసియల్ ప్లానింగ్ ద్వారా భూమిని వ్యవసాయానికి, అడవికి, పట్టణాలకు కేటాయిస్తారు. భూమి రకాలు: ప్రధానంగా అడవులు, గడ్డి భూములు, సాగు భూములు, పట్టణ నిర్మాణిత భూములున్నాయి. పట్టణీకరణ వేగవంతంగా పెరుగుతుంది. వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములుగా మార్చడానికి కఠిన నిబంధనలుంటాయి. పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ భూ వినియోగ విధానాలు అవలంభిస్తున్నారు.చైనాలోనే కాక, వియత్నాం, క్యూబా, ఉత్తర కొరియా, లావోస్‌లలో కూడా ఆదే విధానాలు అమలు చేస్తున్నారు. భూములపై ప్రభుత్వానికి తప్ప ఎవరికి ఎలాంటి హక్కులుండవు. సాగులో ఉన్నవారికి వినియోగపు హక్కులు ఉంటాయి. భూమి సాగుచేయని వారికి ఇతర ఉపాధి సౌకర్యాలు విధిగా కల్పిస్తారు. వ్యవసాయ ఉత్పత్తిని దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేస్తారు. గతంలో క్యూబాలో చెరకు మాత్రమే పండించి పంచదారను వంద కిలోలు రష్యాకు ఎగుమతి చేస్తే రెండువందల కిలోల గోదుమలు దిగుమతి చేసుకునేవారు. ఆ విధంగా రష్యా ఆధారంగా వారి ఆహార సమస్య పరిష్కారం చేసుకున్నారు. కానీ, అమెరికా ఆంక్షల వల్ల ఎగుమతి, దిగుమతులకు ఆంక్షలు పెట్టడంతో చెరుకును తగ్గించి తమ సొంత భూముల్లో క్యూబా రైతులు నేడు తమ అవసరాల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తికి మారారు. సామ్రాజ్యవాద దేశాలు ఎన్ని ఇబ్బందులు కల్పించినా, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకు దెబ్బ తగలకుండా గత డెబ్బయి ఏళ్లుగా ఇదే విధానాలు కొనసాగిస్తున్నారు.అమెరికాతో మూడు దశాబ్దాలు పోరాటం చేసిన వియత్నాం విముక్తి పొందిన తర్వాత భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉత్తర వియత్నాం వరకే కాక దక్షిణ వియత్నాం కూడా కలుపుకొని సోషలిస్టు భూ వ్యవస్థను కొనసాగిస్తున్నారు. నేడు ప్రపంచంలో ఏడుశాతం గ్రోత్ రేట్‌తో వియత్నాం తమ అవసరాలు పోగా వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నది. ఎలాంటి ఆస్తులు లేని వారు, కనీసం ఇల్లు లేనివారు ఈ ఐదు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ గల దేశాలలో లేరు. ప్రతి వ్యక్తికి విద్య, వైద్యం, ఆవాసం, కనీస అవసరాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే. చివరికి ఉమ్మడి వంటశాలలు పెట్టి అందరికీ శ్రమను తగ్గిస్తున్నారు. ప్రతి గ్రామానికి, పట్టణానికి, వైద్యుడు వెళ్లి సేవలు చేస్తారు. అలాంటి వ్యవస్థను నేడు అమెరికాలో కూడా కోరుకుంటున్నారు. 2026 జనవరిలో డెబ్బయి లక్షల మంది అధ్యక్షుడు ట్రంపునకు వ్యతిరేకంగా "నో కింగ్" అని ప్రజలు అన్ని నగరాల్లో ఆందోళనలు చేశారు. ఇలాంటి నిరసనలు నేడు అన్ని పెట్టుబడిదారీ దేశాలలో పెద్ద ఎత్తున సాగుతున్నాయి. నిర్బంధం ప్రయోగించి ఉద్యమాలను అణచడానికి చేస్తున్న ప్రయత్నాలు విఫలమౌతున్నాయి.

**భారత్‌లో వ్యవసాయ పరిస్థితి** దేశానికి స్వాతంత్ర్యానంతరం ఎస్టేట్స్ రద్దు చేసినప్పటికీ భూమిని ప్రయివేటుపరంగానే అప్పటి ప్రభుత్వం మార్చింది. నేటికీ అదే విధానం కొనసాగుతున్నది. పెట్టుబడిదారీ విధానంలోని ఆర్థిక దోపిడీ, నిజ ఆదాయాల దోపిడీ వలన మెజార్టీ ప్రజలు భూములు కోల్పోయారు. దీనికితోడు కులాలు, మతాలు అడ్డుపెట్టుకుని భూముల కేంద్రీకరణ సాగించారు. తర్వాత కాలంలో ఎన్ని భూ సంస్కరణల చట్టాలు వచ్చినప్పటికీ వాస్తవ సాగుదారులకు భూములు రాలేదు. నేటికీ పేదలు పెట్టుబడిదారీ వ్యవస్థ విధానంలో భూముల కోల్పోతూనే ఉన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాలక వర్గాలకు అత్యంత ప్రేమపాత్రులుగా ఉద్భవించారు. ఎన్ని చట్టాలు చేసినా వాటన్నింటికీ లొసుగులు ఏర్పాటు చేసి లావునీ భూములు, ప్రభుత్వ భూములు, ఫారెస్టు భూములు, పట్టా భూములు పెద్దఎత్తున ఆక్రమణలు చేస్తున్నారు. సీలింగ్ చట్టాలను తుంగలో తొక్కారు.నేడు దేశంలో డెబ్బయి శాతం మంది ప్రజలకు ఎలాంటి భూ వనరులు లేవు. ప్రస్తుతం వారి ఆదాయాన్ని బట్టి భూమి కొనగలిగిన పరిస్థితి కూడా లేదు. మెజారిటీ శ్రామికుల వద్ద భూమి లాంటి ఆస్తులు లేకపోవడంతో దేశ సంపద పెరగడం లేదు. పరిస్థితి ఇలా ఉంటే మన ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చే విధానాలు అవలంభిస్తున్నది. తాజాగా అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం కూడా అలాంటిదే. ఇలా చేయడం వల్ల మన ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుంటే ఏమవుతుంది దీని ద్వారా ప్రజలపై భారాలు పెరుగుతాయిగానీ తగ్గుతాయా ఇది భారతదేశానికి సంబంధించిన చరిత్రే కాదు. ఏ దేశ పెట్టుబడిదారీ పాలన చూసినా అర్థమౌతుంది. అందుకే, మారిన పరిస్థితుల్లో సోషలిస్టు ఆర్థిక విధానాలు అన్ని దేశాల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది. దాని కోసం పోరాడాల్సిన బాధ్యత మనందరిది.

- సారంపల్లి మల్లారెడ్డి

# 'హిమంత' ద్వేషం!

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ చేస్తున్న విద్వేషపూరిత వ్యాఖ్యలు, చేసే హావభావాల ప్రదర్శనలు మతసామరస్యాన్ని తెబ్బతీసే విధంగా ఉన్నాయి. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వ్యక్తులు నేరుగా ఒక వర్గాన్ని టార్గెట్ చేసుకుని మాట్లాడటం పౌరులను అభద్రతలోకి నెట్టడమే తప్ప వేరేకాదు. అస్సాం యూనిట్ ట్విట్టర్‌లో పోస్టు చేసిన హిమంత వీడియోలో తన చేయిని తుపాకివలే పెట్టి కాల్చేస్తామ న్నట్టుగా అందులో విజువల్ ఉంది. అయితే, అది ముస్లింల మైనార్టీలను టార్గెట్ చేస్తూ దేశం నుంచి వెళ్లగొట్టే కుట్రలో భాగంగా చేసిందేనని విమర్శలు వచ్చాయి. తర్వాత తొలగించినప్పటికీ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు విభజన ఆలోచనలకు బలాన్ని చేకూర్చాయి. ఒక రాష్ట్రానికి అత్యున్నతమైన పదవిలో ఎన్నికైన వ్యక్తి అన్ని కులాలు, మతాలను సమానంగా చూడాలి, గౌరవించాలి. ఎందుకంటే వారు వేసే అడుగు, చెప్పే మాట ప్రభావితం చేస్తుంది. కానీ, హిమంత పాలన మాత్రం 'విభజించు పాలించు' సూత్రంతో హిందూ, ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. దీన్ని అడ్డుకోకపోతే ఇంతకన్నా దేశానికి వేరే ప్రమాదం ఏమీ ఉండదు!దేశం కుల, మత, ప్రాంత రాజకీ యాలతో అట్టుడుకుతున్నది. గల్లీ నుంచి మొదలుకుంటే ఢిల్లీ దాకా సంఘ్ పరివారం వికటహాసాన్ని ప్రదర్శిస్తున్నది. భిన్నత్వంలో ఏకత్వానికి అడుగడుగునా తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిలువునా పాతరేస్తున్న విద్వేషి హిమంత బిశ్వశర్మ. అతను మాట్లాడే మాటలు, ఆచరణలో వేసే అడుగులు



ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా చిత్రీకరించేలా ఉంటాయి. ఈ మధ్య కాలంలో చర్చ జరుగు తున్న అంశం 'సర్'. తమ ఓట్లు చోరీ అయ్యాయని ఓటర్లు ఓవైపు ఆందోళన చేస్తుంటే 'ఇది కచ్చితంగా ముస్లిం ఓట్లను తొలగించేందుకు తీసుకొచ్చిందే' అని హిమంత కుండబద్ధలు కొట్టారు. ఆయన గతంలోనూ ముస్లింల సంస్కృతిని ప్రతిబింబించే 'మియా మ్యూజియం'పై చేసిన వ్యాఖ్యలు సామాజిక వాతావరణంలో అనుమానాలు, భయాలు సృష్టించాయి. ముస్లింల జనాభా పెరుగుదలను ఆ వర్గంపైకి నెట్టి అదో నేరంగా చూపించే ప్రయత్నం చేశారు. భూముల విషయంలో కూడా 'ల్యాండ్ జిహాద్' అంటూ వివాదాస్పదంగా మాట్లాడారు. ఇలాంటి వ్యాఖ్యలపై సామాజిక కార్యకర్తలు, ప్రతిపక్ష నేతలు పోలీస్ స్టేషన్లు, కోర్టు పిటిషన్ల దాకా వెళ్లారు.

అయిన ప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాలేదంటే అధికార శాసనం ఎలా చెలరేగుతుందో అర్థం చేసుకోవచ్చు.భారతీయ శిక్షాస్మృతి ప్రకారం మతాల మధ్య విద్వేషం రెచ్చగొట్టే వ్యాఖ్యలు శిక్షార్హం. కానీ, నిత్యం హిందూ ముస్లింల మధ్య 'విభజన రేఖ'ను గీస్తూ ప్రజల్లో విద్వేషం రగిలిస్తున్న హిమంత రోజురోజుకూ రెచ్చిపోయి మాట్లాడటం ఆందోళన కలిగిస్తున్నది.

# మహిళా క్రికెట్‌లో మహారాణి.. దిగ్గజాలను దాటేసిన హర్మన్‌ప్రీత్..







వన్డే వరల్డ్‌కప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ కొత్త ఏడాదిలో చరిత్ర సృష్టించింది. టీమిండియాకు తొలి ఐసీసీ ట్రోఫీ అందించిన సారథిగా అప్పుడు రికార్డు నెలకొల్పిన తను.. ఈసారి దిగ్గజాలకు సాధ్యమవ్వని ఘనత సొంతం చేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళగా హర్మన్‌ప్రీత్ అవతరించింది. ఆస్ట్రేలియా గడ్డపై గురువారం రెండో టీ20లో ఆడడం ద్వారా హర్మన్‌ప్రీత్ ఈ ఫీట్ సాధించింది. దూకుడైన ఆటతో భారత జట్టులో కీలక బ్యాటర్‌గా ఎదిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ తనపేరిట పలు రికార్డులు రాసుకుంటోంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. టీమిండియాను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్‌ప్రీత్.. అత్యధిక మ్యాచ్‌లు ఆడేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేస్తూ... 356వ మ్యాచ్‌లో ఆడింది భారత కెప్టెన్. 189 టీ20లుచిన్నప్పటి నుంచి క్రికెట్టే ధ్యాసగా పెరిగిన ఈ పంజాబీ కెరటం 2009లో అరంగేట్రం చేసింది. అనతికాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ పాతుకుపోయింది. ఇండియా తరఫున మిథాలీ రాజ్ ఎప్పుడో అధిగమించిన హర్మన్‌ప్రీత్.. ఆస్ట్రేలియా గడ్డపై బేట్స్‌ను వెనక్కి నెట్టేసింది. ఇప్పటివరకూ ఆరు టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20లు ఆడింది. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్ల జాబితాలో ఎలీసా పెర్రీ (ఆస్ట్రేలియా) 349, మిథాలీ రాజ్(భారత్) 333, చార్లొట్టే ఎడ్వర్డ్స్ (ఇంగ్లండ్) 309, సోఫీ డెవినె(న్యూజిలాండ్) 305 మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. అబ్బాయిలతో కలిసి ప్రాక్టీస్‌పంజాబ్‌లోని మొగా గ్రామంలో1989 మార్చి 8న జన్మించింది. ఆమె తండ్రి హర్మీందర్ సింగ్ జిల్లా న్యాయస్థానంలో క్లర్క్. తల్లి సత్వీందర్ కౌర్ గృహిణి. హర్మన్ వాళ్ల నాన్నకు క్రీడలంటే ఆసక్తి. ఆయన బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ ఆడడం చూసి క్రీడల మీద ఇష్టం పెంచుకుంది తను. దాంతో, అప్పటివరకూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఆమె క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకొని ప్రైవేట్ విద్యా సంస్థలో చేరింది. క్రికెటర్‌గా రాణించేందుకు అన్ని నైపుణ్యాలున్న హర్మన్‌ను చూసిన కమల్దీష్ సింగ్ సోధీ .. తన ప్రైవేట్ అకాడమీలో చేర్చుకున్నాడు. అక్కడ అబ్బాయిలతో కలిసి క్రికెట్ ప్రాక్టీస్ చేసిన తను.. బలంగా షాట్లు కొట్టడంతో పట్టుసాధించింది. సోధీ తర్ఫీదులో రాటుదేలిన హర్మన్ జూనియర్ స్థాయిలో సత్తా చాటి.. 2009 మార్చిలో వన్డేల్లో అరంగేట్రం చేసింది. అదే ఏడాది జూన్‌లో టీ20ల్లోనూ ఎంట్రీ ఇచ్చిన తను నిలకడగా రాణిస్తూ కీలక ప్లేయర్‌గా ఎదిగింది. 2012లో తొలిసారి ఆసియా కప్‌లో సారథ్యం వహించిన హర్మన్ 2016లో మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా ఎంపికైంది. ఆమె నేతృత్వంలో.. భారత జట్టు 2020లో పొట్టి ప్రపంచ కప్ ఫైనల్ చేరింది. అనంతరం మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ రెండు ట్రోఫీలు సాధించి పెట్టింది హర్మన్.

# తేనటీగల దాడిలో క్రికెట్ అంపైర్ మృతి.. 20 మంది ప్లేయర్లకు గాయాలు



ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో క్రికెటర్లపై తేనటీగలు దాడి చేశాయి. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. తేనటీగల దాడిలో 65 ఏళ్ల అంపైర్ మృతిచెందినట్లు కాన్పూర్ క్రికెట్ అసోసియేషన్ ఆఫీస్ బియరర్ తెలిపారు. శుక్లాగంజ్ ఏరియాలోని సప్రూ మైదాన్‌లో ఈ ఘటన జరిగింది. బీ అటాక్‌లో సుమారు 20 మంది క్రికెటర్ల వరకు కూడా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కాన్పూర్‌కు చెందిన మానిక్ గుప్తా క్రికెట్ మ్యాచ్‌కు అంపైరింగ్ చేస్తున్నాడు. అయితే అకస్మాత్తుగా తేనటీగలు ప్లేయర్లు, అఫీషియల్స్‌పై దాడి చేశాయి. దీంతో మైదానంలో గందరగోళం ఏర్పడింది. తేనటీగల నుంచి తప్పించుకునేందుకు ఆటగాళ్లు, ప్రేక్షకులు పరుగులు తీశారు. తేనటీగల దాడిలో అంపైర్ గుప్తాకు తీవ్ర గాయాలయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడే అతను స్పృహ కోల్పోయాడు. తొలుత అతన్ని శుక్లాగంజ్‌లో ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత అతన్ని కాన్పూర్‌లోని లాలా లజపత్ రాయ్ ఆస్పత్రికి తరలించారు. కానీ అతను మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తేనటీగల దాడిలో మరో అంపైర్ కూడా గాయపడ్డారు. కాన్పూర్ క్రికెట్ సంఘం ప్రెసిడెంట్ ఎస్ఎన్ సింగ్ తన ప్రకటనలో అంపైర్ మానిక్ గుప్తా మృతిని ధ్రువీకరించారు. గుప్తాను ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో అతని ముఖం, శరీరంపై ఇంకా తేనటీగలు పట్టుకుని ఉన్నట్లు చెప్పారు. అంపైర్ మృతి పట్ల కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

# నిశాంక హాఫ్ సెంచరీ.. లీగ్ దశలో ఆఖరి పంచ్ ఎవరిదో..




చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక(62) అర్ధ శతకంతో చెలరేగాడు. వేదికగా జింబాబ్వే బౌలర్లను ఉతికేస్తూ అర్ధ శతకంతో కదం తొక్కాడు. బ్లెస్సింగ్ ముజరబని(2-38), ఎవాన్స్(2-35) మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటతో పరుగులు కట్టడి చేసినా.. పవన్ రత్ననాయకే(44) మెరుపు ఇన్నింగ్స్ ఆడడాడు. చివరి ఓవర్లో దునిత్ వెల్లలాగే(15 నాటౌట్) మూడు బౌండరీ బాదగా శ్రీలంక 178 స్కోర్ చేసింది. అదిరే ఆటతో సూపర్ 8కు చేరువైన శ్రీలంక చివరి లీగ్ మ్యాచ్‌లోనూ దంచేసింది. ఆస్ట్రేలియాపై సెంచరీతో మెరిసిన ఓపెనర్ పథుమ్ నిశాంక(62) జింబాబ్వేపైనా ఉతికేశాడు. కుశాల్ పెరీరా(22)తో తొలి వికెట్‌కు 54 రన్స్.. కుశాల్ మెండిస్(14)తో కలిసి స్కోర్ సెంచరీ దాటించిన నిశాంక అర్ధ శతకం తర్వాత గ్రేమీ క్రీమర్(2-27) ఓవర్లో ఔటయ్యాడు. కాసేపటికే కమిందు మెండిస్(7)ను రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. అయితే.. రత్ననాయకే బౌండరీలతో చెలరగగా లంక స్కోర్ బోర్డు ఊపందుకుంది. హాఫ్ సెంచరీకి చేరువైన రత్ననాయకేను ఔట్ చేసిన ఎవాన్స్.. ఆ తర్వాత బంతికే దుషాన్ హేమంతను డగౌట్ చేర్చాడు. కానీ, ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో వెల్లలాగే(15 నాటౌట్) మూడు ఫోర్లు బాదేసి ఆతిథ్య జట్టుకు భారీ స్కోర్ అందించాడు. 7 వికెట్ల నష్టానికి 178 రన్స్ కొట్టిన లంకను జింబాబ్వే ఓడించాలంటే టాపార్డర్ రాణించాల్సిందే.

# వరల్డ్‌కప్‌లో డేంజర్‌బెల్స్.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన జింబాబ్వే






ప్రపంచకప్‌లో జింబాబ్వే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఇంటికి పంపిన ఆఫ్రికా జట్టు మరో సంచలనం ఈసారి శ్రీలంకను చిత్తు చేసింది. నాకౌట్‌కు అజేయంగా దూసుకెళ్లాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. బౌలర్ల కృషిని నిలబెడుతూ.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా(45)లు చెలరేగిపోగా.., పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక ఛేదనతో రికార్డు నెలకొల్పింది. తద్వారా ఆసీస్‌పై విజయం గాలివాటం కాదని.. తమలో విజయకాంక్ష ద రగులుతూనే ఉందని పెద్ద జట్లకు హెచ్చరికలు పంపింది సికిందర్ రజా బృందం.

# ఏడు పరుగులకే 6 వికెట్లు.. గెలవాల్సిన మ్యాచ్ అప్పగించిన టీమిండియా..




సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. ఓపెనర్లు జార్జియా వోల్(88), బేత్ మూనీ(46)ల విధ్వంసంతో టీమిండియాకు సవాల్ విసిరిన ఆసీస్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్(36) పోరాడినా మిగతా బ్యాటర్లు విఫలమవ్వడం విజయావకాశాల్ని దెబ్బతీసింది. అష్లే గార్డ్‌నర్ (3-22) తిప్పేయగా 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది. ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. పేసర్లు రేణుకా సింగ్.. క్రాంతి గౌడ్‌లు ఆరంభంలోనే వికెట్ తీయకపోవడంతో ఓపెనర్లు జార్జ్ వోల్(88), బేత్ మూనీ(46)లు చెలరేగిపోయారు. పోటాపోటీగా బౌండరీలతో టీమిండియా బౌలింగ్ దళంపై విరుచుకుపడిన ఇద్దరూ.. తొలి వికెకు సెంచరీ భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు. ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన(31), షఫాలీ వర్మ(29)లు ధనాధన్ ఆడినా.. ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఆసీస్ సారథి మొలినెక్స్ ఓవర్లో షఫాలీ వెనుదిరగగా.. డేంజరస్ మంధానను కిమ్ గార్త్(2-16) పెవిలియన్ పంపింది. జెమీమా రోడ్రిగ్స్(4) ఇలా వచ్చి అలా వెళ్లగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(36), రీచా ఘోష్(19)లు కాసేపు పోరాడారు. కానీ.. హర్మన్‌ప్రీత్‌ను గార్త్ ఔట్ చేయడమే ఆలస్యం భారత జట్టు టకటకా వికెట్లు కోల్పోయింది. 7 పరుగుల వ్యవధిలోనేహర్మన్‌ప్రీత్ వెనుదిరిగినా.. మన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు ఉన్నారులే గెలుస్తామనిపించింది. కానీ, అనూహ్యంగా హర్మన్ ఔటయ్యేసరికి 124-4తో ఉన్న టీమిండియా.. ఏడు పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. గార్డ్‌నర్ 3 వికెట్లతో రాణించగా.. 19 పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ పొట్టి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఫిబ్రవరి 21న అడిలైడ్ ఓవల్‌లో నిర్ణయాత్మక మూడో టీ20 జరుగనుంది.

# మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్.. దేశీయ స్టాక్ మార్కెట్‌లు భారీగా పతనం



వరుసగా మూడు రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు జోరందుకోవడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్ పై ఏ క్షణంలోనైనా అమెరికా (ఖూూ) దాడి చేస్తుందన్న భయాలు.. ఫెడ్ వడ్డీ రేట్ల పై గందరగోళం కారణంగా సూచీలు పతనమయ్యాయి. ఇవాల్టి పతనంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ. 8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ. 472 లక్షల కోట్ల నుంచి రూ. 464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1,400 పాయింట్లకుపైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠస్థాయికి పడిపోయింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడవచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి.



## దేవీ శ్రీ ప్రసాద్‌ను హీరోగా పరిచయం చేయాలని సుకుమార్ ప్లాన్ చేశాడట..

టాలీవుడ్‌లో సుకుమార్, దేవీ శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఏ స్థాయి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన చిత్రాలన్ని మ్యూజికల్ బ్లాక్ బాస్టర్స్‌గా నిలిచాయి. దేవీ శ్రీ ప్రసాద్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో బిజీగా ఉన్నాడు. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఫిబ్రవరి 22న కొత్త సాంగ్‌ను లాంచ్ చేయనున్నారు. ఆఫ్ స్క్రీన్‌లో కంపోజర్‌గా ఎన్నో సంవత్సరాలు వర్క్ చేసిన డీఎస్పీ ఫైనల్‌గా ఎల్లమ్మ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బలగం డైరెక్టర్ వేణు యెల్దండి డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తున్నారు. కాగా చాలా కాలం తర్వాత దేవీ శ్రీ ప్రసాద్ యాక్టింగ్ డెబ్యూపై బీటౌన్ మీడియాతో చేసిన ఓ చిట్‌చాట్‌లో ఓపెన్ అయ్యాడు.

'ఎల్లమ్మ సంగీత మూలాలతో ముడిపడి ఉంటుంది. ఈ విషయమే నన్ను సినిమాలో నటించేలా చేసింది. యాక్టింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని చాలా ముందుగానే ప్లాన్ చేసుకున్నానన్నాడు డీఎస్పీ. కొన్నేళ్ల క్రితం పుష్ప డైరెక్టర్ సుకుమార్ తనను హీరోగా పరిచయం చేయాలని ప్లాన్ చేశాడట. అయితే తన తండ్రి అకాల మరణంతో ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చ లేదన్నాడు' దేవీ శ్రీ ప్రసాద్ .త్రివిక్రమ్ శ్రీనివాస్, హరీష్ శంకర్, నిర్మాత ఎస్ థాను, దిల్ రాజు యాక్టింగ్ చేయమని తరచూ తనను ప్రోత్సహించేవారని.. ఆ ప్రోత్సాహం ఇప్పుడు ఎల్లమ్మ రూపంలో మీ ముందుకు వస్తుందన్నాడు డీఎస్పీ. ఎల్లమ్మ కోసం నెలలో కేవలం 10 రోజులు మాత్రమే డేట్స్ ఇవ్వాలని దిల్ రాజు తనను అడిగారని.. ఈ షూటింగ్ ద్వారా తన మ్యూజికల్ జర్నీపై ఎలాంటి ప్రభావం పడదన్నాడు డీఎస్పీ. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్న ఎల్లమ్మ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఛత్రపతి శివాజీగా రితేష్ దేశ్‌ముఖ్.. 'రాజా శివాజీ' ఫస్ట్ లుక్ విడుదల

మరాఠా యోధుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బాలీవుడ్ నటుడు, దర్శకుడు రితేష్ దేశ్‌ముఖ్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాజా శివాజీ' గురించి కీలక ప్రకటన చేశాడు. శివాజీ జయంతి సందర్భంగా అతడికి నివాళులు అర్పిస్తూ.. చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు, సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించాడు. రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రను పోషిస్తూ, ఈ చిత్రానికి దర్శకత్వం కూడా వహిస్తుండగా.. రితేష్ భార్య, ప్రముఖ నటి జెనీలియా దేశ్‌ముఖ్ (ముంబై ఫిల్మ్ కంపెనీ), జియో స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం 2026 మే 1న (మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా) ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. మరాఠీ, హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కాబోతున్నట్లు సమాచారం.ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్ విజువల్స్ ఈ సినిమాకు అందిస్తుండగా, అజయ్–అతుల్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, అభిషేక్ బచ్చన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ వీరగాథను, ఆయన 'స్వరాజ్యం' కోసం చేసిన పోరాటాన్ని ఈ చిత్రం కళ్లకు కట్టినట్లు చూపించనుంది.




## 'మిరాకిల్' సెట్స్ లోకి హెబ్బా పటేల్: యాక్షన్ మోడ్‌లోకి ప్రభాస్ నిమ్మల కొత్త చిత్రం



టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "మిరాకిల్". 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ "మిరాకిల్" బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

## వివాదానికి తెర.. సినిమా పేరు మారుస్తామన్న 'ఘూస్‌ఖోర్ పండత్' మేకర్స్




మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ఘూస్‌ఖోర్ పండత్' చిత్రంపై నెలకొన్న వివాదం సుప్రీంకోర్టు జోక్యంతో కీలక మలుపు తిరిగింది. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు దర్శకుడు నీరజ్ పాండే ధర్మాసనానికి హామీ ఇచ్చాడు.

ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా సినిమా టైటిల్ ఉందంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరుగగా.. ఈ విచారణలో దర్శకుడు నీరజ్ పాండే తరపు న్యాయవాదులు కోర్టుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. సినిమా టైటిల్‌తో ఎవరి మనోభావాలను దెబ్బతీయడం తమ ఉద్దేశ్యం కాదని, వివాదాస్పదంగా మారిన ఆ టైటిల్‌ను తక్షణమే మార్చుతామని కోర్టుకు వెల్లడించారు. ఈ మేరకు సినిమా పేరును మారుస్తూ కొత్త టైటిల్‌తో అఫిడవిట్ దాఖలు చేస్తామని వారు పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. భావప్రకటన స్వేచ్ఛ అనేది ఇతరులను అవమానించేలా ఉండకూడదని హితవు పలికింది. టైటిల్ మార్పుపై మేకర్స్ సానుకూలంగా స్పందించడంతో కోర్టు తదుపరి చర్యలకు సిద్ధమైంది. సినిమా పేరు మార్చాకే సెన్సార్ ప్రక్రియ మరియు విడుదల ఉండాలని తెలిపింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా త్వరలోనే నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది.

## పవన్ కల్యాణ్ అభిమానులకు పండగే.. సాంగ్ ప్రోమో అదిరిందంతే..



పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా... రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది.టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తోంది. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి ఆబతీుఖఙాట ఖర్ఝుఃఎ సాంగ్ ప్రోమో విడుదల చేశారు. పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగే ఈ పాట అభిమానులకు కావాల్సిన ఎలిమెంట్స్‌తో స్టన్నింగ్‌గా ఉండబోతుందని ప్రోమో హింట్ ఇచ్చేస్తుంది.ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన ఈ పాటను డీఎస్పీ కంపోజిషన్‌లో పీ అభిషేక్ అండ్ డీఎస్పీ టీం పాడింది. ఫుల్ సాంగ్‌ను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నారు మేకర్స్. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ క్యూరియాసిటీ పెంచుతున్నాడు

## అర్జున్ 'సీతా పయనం'కు ఇంప్రెసివ్ రెస్పాన్స్.. 4 డేస్ వసూళ్లు ఎంతో తెలుసా..



యాక్షన్ కింగ్ అర్జున్ డైరెక్షన్‌లో తన కూతురు ఐశ్వర్య అర్జున్‌ను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ తెరకెక్కించిన చిత్రం సీతా పయనం కన్నడ యాక్టర్ నిరంజన్ సుధీంద్ర హీరోగా నటించాడు. వాలైంటెన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది.అర్జున్ రాసుకున్న కథ, ఐశ్వర్య అర్జున్ యాక్టింగ్, సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తూ.. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను బాగా ఆకట్టుకుంటుకుంటున్నట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. అర్జున్ హోం బ్యానర్ శ్రీ రామ్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పై తెరకెక్కిన ఈ చిత్రం నాలుగు రోజుల్లో రూ. 8.7 కోట్ల గ్రాస్ రాబట్టింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రెండో వారం కూడా ఇదే రెస్పాన్స్‌తో మంచి వసూళ్లు రాబట్టడం ఖాయమని మేకర్స్ అంచనా వేస్తున్నారు.అనూప్ రూబెన్స్ సంగీతం నిలిచిందని చెప్పొచ్చు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567